RNI-TELTEL/2017/72695

# శుభ తెలంగాణ

6 జూలై 2023

గురువారం | మేడ్చల్

సంపుటి : 6, సంచిక :121

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## తెలంగాణ నుంచి కేరళకు విమానంలో వెళ్లి మరీ చోరీలు!

- పోలీసులకు చిక్కిన ఖమ్మం వ్యక్తి
- విమానంలో వెళ్లి, అక్కడ ఆటోల్లో తిరుగుతూ రెక్కీ
- తాళం వేసున్న ఇళ్లు గుర్తించి, రాత్రి సమయాల్లో చోరీ
- బంగారు నగలను మాత్రమే దొచుకుంటున్న వైనం
- నిందితుడి వివరాలను వెల్లడించిన తిరువనంతపురం పోలీస్ కమిషనర్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణకు చెందిన ఓ ఘరానా దొంగను కేరళ పోలీసులు తాజాగా అరెస్టు చేశారు. ఖమ్మం జిల్లా నుంచి తరచూ విమానాల్లో కేరళకు వచ్చి చోరీలు చేసి వెళుతుంటాడని చెప్పారు. బంగారు ఆభరణాలు మాత్రమే చోరీ చేసి వాటిని స్థానికంగా తాకట్టుపెట్టి డబ్బులతో వెళ్లిపోతుంటాడని చెప్పుకొచ్చారు. నిందితుడి వివరాలను తిరువనంతపురం ఎస్పీ తాజాగా వెల్లడించారు. "ఈ వ్యక్తి కేరళకు

వివరాలు 2లో..

# తెలంగాణలో కొత్తగా ఎనిమిది మెడికల్ కాలేజీలు

### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

### యాదాద్రి భువనగిరి సహా ఎనిమిది జిల్లాల్లో ఏర్పాటు

### 10 వేలకు చేరువకానున్న ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నా ప్రాజెక్ట్ అన్ని జిల్లాలకు మెడికల్ కాలేజీలను మంజూరు చేస్తుంది. ఇప్పటికే పలు జిల్లాలో నిర్మించిన మెడికల్ కాలేజీలను సీఎం కేసీఆర్ ప్రారంభించారు. అయితే, తాజాగా రాష్ట్రంలో మరో 8 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను మంజూరు చేసింది. జోగులాంబ గద్వాల్, నారాయణ్ పేట్, ములుగు, వరంగల్, మెదక్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాల్లో కాలేజీలకు అనుమతులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీఎం కేసీఆర్ జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ లక్ష్యం సాకారమవుతుందని వైద్యారోగ్యమంత్రి హరీశ్ రావు అన్నారు. ప్రతి జిల్లాకు ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ కలిగిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణ అవతరించబోతుందని ఆయన పేర్కొన్నారు. దేశంలోనే అరుదైన రికార్డును తెలంగాణ రాష్ట్రం సొంతం చేసుకుంటుంది. 9 ఏండ్ల కాలంలో 29 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలు.. రాష్ట్రంలో పది వేలకు పైగా



ఎంబీబీఎస్ సీట్లు చేరువ కానున్నాయి. మారుమూల ప్రాంతాలకు సైతం సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు చేరువైవుతున్నట్లు మంత్రి హరీశ్ రావు అన్నారు. స్థానికంగా ఉంటూనే ఎంబీబీఎస్ చదివేందుకు అవకాశాలు పెరిగినట్లు ఆయన పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ కు ప్రత్యేక ధన్యవాదాలను మంత్రి హరీశ్ రావు తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరిగిన వైద్య విద్య విప్లవమిది అని ఆరోగ్యశాఖ మంత్రి వాఖ్యనించారు.

ప్రతి పేదబిడ్డ కూడా ఎంబీబీఎస్ చదివే విధంగా ఈ కాలేజీలు జిల్లాకు ఒక్కటి నిర్మిస్తున్నట్లు మంత్రి హరీశ్ రావు పేర్కొన్నారు. తెలంగాణలో మెరుగైన వైద్య సేవలను అందించేందుకు సీఎం కేసీఆర్ చేపట్టిన అద్భుతమైన ఆలోచన ఈ మెడికల్ కాలేజీలు అని ఆయన అన్నారు.

### బండి సంజయ్‌తో గ్యాప్ లేదు..

## కిషన్ రెడ్డితో సత్సంబంధాలున్నాయి

పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు కృషి చేస్తామన్న రాజేందర్

బీజేపీ నుండి ఎవరూ వెళ్లిపోవడం లేదని వెల్లడి

వారసత్వ రాజకీయాలకు ముగింపు పలకాలని మోదీ సందేశమిస్తారన్న ఈటల



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన కిషన్ రెడ్డితో తనకు సత్సంబంధాలు ఉన్నాయని, ఇద్దరం కలిసి రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని ఈటల రాజేందర్ అన్నారు. ఆయన ఈటీవీ ముఖాముఖిలో మాట్లాడుతూ.. పార్టీ పదవి అనేది బాధ్యతతో కూడుకున్నదని, ప్రస్తుత రాజకీయాల్లో ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కొంటూ

వివరాలు 2లో..

## అప్రమత్తంగా ఉండండి

### హైదరాబాద్‌కు భారీ వర్ష సూచన నేపథ్యంలో కేటీఆర్



వర్షాల వల్ల ఎదురయ్యే పరిస్థితుల్ని ఎదుర్కోవడానికి సమన్వయంతో పని చేయాలని సూచన

పారిశుద్ధ్య కార్మికులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్న మంత్రి

కీలకమైన పారిశుద్ధ్య కార్మికులతో సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని సూచన

వివరాలు 2లో..

## ముగిసిన ఏపీ సీఎం ఢిల్లీ టూర్..



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హస్తిన పర్యటన ముగిసింది.. ఈ ఉదయం ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ఏపీ సీఎం.. ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశం అయ్యారు.. ప్రధాని మోడీతో దాదాపు 1 గంటా 20 నిమిషాలసేపు రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.. ప్రధానితో

వివరాలు 2లో..

### బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా

## రాజగోపాల్ రెడ్డి నియామకం

- పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఉత్తర్వులు
- రాజగోపాల్ రెడ్డి నియామకం తక్షణమే అమల్లోకి
- అసెంబ్లీ ఎన్నికలకు ముందు అధిష్ఠానం కీలక నిర్ణయాలు

వివరాలు 2లో..



## మీకు 83 ఏళ్లు.. రిటైర్ అవుతారా?.. లేదా?


శరద్ పవార్‌కు అజిత్ పవార్ సూటి ప్రశ్న

అజిత్ పవార్ భేటీలో 35 మంది ఎమ్మెల్యేలు, ఐదుగురు ఎమ్మెల్సీలు

శరద్ పవార్ వర్గం భేటీలో 13 మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీలు

శరద్ పవార్ తమకు స్పూర్తి అన్న అజిత్ పవార్

వివరాలు 2లో..



## బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం..

### తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** :తెలుగు రాష్ట్రాల్లోకి ప్రవేశం చిన తర్వాత నెమ్మదించిన నైరుతి రుతుపవనాలకు బూస్టప్ ఇచ్చేలా బంగా ళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడిందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అధికారులు తెలిపారు. దీంతో తెలుగు

వివరాలు 2లో..

### సాక్ష్యాలను జేబులో పెట్టుకుని తిరుగుతున్నా..

## ఎప్పుడైనా బయటకు తీస్తా

- కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డ కుమారస్వామి
- కాంగ్రెస్ అవినీతిపై తన వద్ద సాక్ష్యాలు ఉన్నాయని వ్యాఖ్య
- జేబులో నుంచి పెన్ డ్రైవ్ తీసి చూపించిన స్వామి

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఇటీవలి కాలంలో కాంగ్రెస్ పార్టీపై మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అవినీతి భాగోతమంతా తన వద్ద ఉందని ఈరోజు ఆయన మరోసారి అన్నారు. కాంగ్రెస్ అవినీతికి చెందిన సాక్ష్యాలు

వివరాలు 2లో..



## ఇలా చేస్తే రూ.15కే లీటర్ పెట్రోల్

రాజస్థాన్‌లోని ప్రతాప్‌ఘడ్ నగరంలో మంగళవారం వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన గడ్కరీ

అనంతరం, సభలో భారీ జనసందోహాన్ని ఉద్దేశించి ప్రసంగం

రవాణాకు సగటున 60 శాతం ఇథనాల్ 40 విద్యుత్ వాడితే పెట్రోల్ ధరలు దిగొస్తాయని వెల్లడి

పెట్రోల్ ఏకంగా రూ.15కు దిగొస్తుందని వ్యాఖ్య

రైతులు అన్నదాతలే కాదు శక్తి దాతలని కూడా తమ ప్రభుత్వం భావిస్తోందని వెల్లడి



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** దేశంలో పెట్రోలు ధరలు తగ్గించేందుకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఓ సృజనాత్మక పరిష్కారాన్ని ప్రతిపాదించారు. దేశంలో రవాణా అవసరాలకు సగటు 60 శాతం ఇథనాల్ 40 శాతం విద్యుత్ వినియోగిస్తే పెట్రోలు లీటరు ధర రూ.15కు చేరుకుంటుందని, అంతిమంగా ఇది సామాన్యులకు లాభిస్తుందని చెప్పారు. రాజస్థాన్‌లో ప్రతాప్‌ఘడ్ నగరంలో మంగళవారం జరిగిన ఓ సభలో మంత్రి ప్రసంగించారు. తమ ప్రభుత్వ విధానాల

వివరాలు 2లో..

### వైఎస్ వివేకా పీఏ పిటిషన్ ను కొట్టివేసిన

## సుప్రీంకోర్టు

- వివేకా హత్య కేసులో తనను బాధితుడిగా పరిగణించాలంటూ కృష్ణారెడ్డి పిటిషన్
- దస్తగిరి అప్రూవర్ గా మారడాన్ని సవాల్ చేసే అధికారం ఉన్నట్లు ఆదేశాలివ్వాలని విజ్ఞప్తి
- కృష్ణారెడ్డి విజ్ఞప్తిని తోసిపుచ్చిన ధర్మాసనం
- ఇరువర్గాలు తమ వాదనలను హైకోర్టు ఎదుట చెప్పుకోవాలని సూచన

వివరాలు 2లో..



## అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్!

- కేంద్రమంత్రి పదవిపై కిషన్ రెడ్డి వ్యాఖ్య
- పార్టీకి విధేయుడనని, క్రమశిక్షణ కలిగిన కార్యకర్తనన్న కిషన్ రెడ్డి
- అధిష్ఠానం నిర్ణయం మేరకు ముందుకు సాగుతానని వెల్లడి
- కేంద్ర కేబినెట్ భేటీకి కిషన్ రెడ్డి దూరం!

వివరాలు 2లో..



# ముగిసిన ఏపీ సీఎం ఢిల్లీ టూర్.. వీటిపైనే ఫోకస్

- మొదటి పేజీ తరువాయి
సమావేశానికి ముందు కేంద్రం హెూంమంత్రి అమిత్‌షాతో సమావేశమైన సీఎం. దాదాపు 45 నిమిషాలసేపు హెూంమంత్రితో మాట్లాడారు.. ఇక, ప్రధానితో సమావేశం తర్వాత కేంద్రం ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు.. రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. ఆ తర్వాత ఢిల్లీ పర్యటనను ముగించుకుని సీఎం తిరిగి రాష్ట్రానికి బయల్దేరాడు.. ఇక, ఈ టూర్‌లో రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై ప్రధానితో చర్చించిన సీఎం జగన్.. రాష్ట్ర విభజన సహా అపరిష్కృత అంశాలపై సత్వరమే దృష్టిపెట్టాలని ప్రధాని నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు. పోలవరం ప్రాజెక్టు, జాతీయ ఆహార భద్రతా చట్టం అమల్లో హేతుబద్ధత, విభజన సమయంలో రాష్ట్రానికి ఇచ్చిన హామీల అమలు, కొత్త మెడికల్ కాలేజీలకు ఆర్థిక సహాయం తదితర అంశాలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు..

**ఢిల్లీ పర్యటనలో ప్రధాని, హెూంమంత్రి, ఆర్థిక మంత్రి దృష్టికి సీఎం వైఎస్ జగన్ తీసుకెళ్లిన ప్రధాన అంశాల విషయానికి వెళ్తే..**

1. పోలవరం ప్రాజెక్టు నిర్మాణవ్యయం రూ.55,548.87 కోట్లకు ఆమోదం తెలపాలని, సుదీర్ఘకాలంగా ఇది పెండింగ్‌లో ఉందని ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు సీఎం. పోలవరం ప్రాజెక్టు పనులను వేగంగా తీసుకెళ్లేందుకు, తొలిదశ నిర్మాణానికి రూ.17,144 కోట్లు అవసరం అవుతుందని, ఇది కేంద్ర జలశక్తి శాఖ పరిశీలనలో ఉందని ప్రధాని వివరించారు. పోలవరం తొలిదశ నిర్మాణానికి, కేంద్ర ఆర్థికశాఖ ఇప్పటికే రూ.12911.15 కోట్ల మంజూరు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని, అయితే తొలిదశలో భాగంగా మరో 36 గ్రామాల్లోని నిర్వాసితులకు సహాయ పునరావాసం ప్యాకేజీ ఇవ్వాల్సి ఉందని, ఇది ఇస్తేనే తొలిదశ పూర్తైనట్టని ప్రధానికి తెలిపారు. మొత్తంగా పోలవరం తొలిదశ నిర్మాణానికి రూ.17144 కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తిచేసిన సీఎం. ఈమేరకు జలశక్తి శాఖకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు.. అలాగే ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తన సొంత నిధులతో ఖర్చుచేసిన రూ.1310.15 కోట్లను వెంటనే రీయింబర్స్ చేయాల్సిందిగా కూడా కోరిన సీఎం. ప్రాజెక్టును సకాలంలో పూర్తిచేయడానికి పై రెండు అంశాలపై దృష్టిపెట్టాలని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేశారు.

2. 2014 జూన్ నుంచి 2017 జూన్ వరకూ తెలంగాణ రాష్ట్రానికి సరఫరాచేసిన విద్యుత్‌కు సంబంధించి బకాయిలు అలాగే పెండింగులో ఉన్నాయని పీఎంకు తెలిపిన ఏపీ సీఎం. ఏపీకి రావాల్సిన రూ.7,230.14 కోట్ల రూపాయల చెల్లింపులకు సంబంధించి సుదీర్ఘకాలంగా పెండింగులో ఉందని, ఏపీ జెన్‌కో ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక ఇబ్బందులు దృష్ట్యా ఈ బకాయిలు వచ్చేలా దృష్టిపెట్టాలని ప్రధానమంత్రిని కోరారు.

3. జాతీయ ఆహార భద్రతా చట్టం అమల్లో హేతుబద్ధత లోపించిన విషయాన్ని మరోసారి ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు సీఎం జగన్.. ఏపీ కన్నా ఆర్థికంగా ముందువరుసలో ఉన్న మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాలకు జాతీయ ఆహార భద్రతాచట్టం కింద కనీసంగా 10 శాతం అధికంగా కవరేజీ ఉందని, పథకం అమలుకు ఎంచుకున్న ప్రమాణాల్లో హేతుబద్ధత లేదని పీఎంకు వివరించారు.. నీతిఆయోగ్ కూడా దీన్ని నిర్ధారించిందని తెలిపారు. రాష్ట్రంలో 56 లక్షల కుటుంబాలకు కేంద్రం రేషన్ దక్కకుండా పోతోందని, దీనివల్ల రాష్ట్ర ఖజానాపై ఏటా రూ.5,527 కోట్ల భారం పడుతోందని, సత్వరమే జోక్యంచేసుకోవాలని కోరారు. ప్రతినెలా వినియోగించకుండా దాదాపు లక్ష టన్నుల బియ్యం కేంద్రం వద్ద ఉంటోందని, ఇందులో 77వేల టన్నులు రాష్ట్రానికి ఇస్తే సరిపోతుందని, ఈమేరకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రధానికి విన్నవించారు సీఎం జగన్.

4. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలు పెండింగులో ఉన్నాయిన ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు సీఎం జగన్.. ప్రత్యేక హెూదా సహా పార్లమెంటు సాక్షిగా ఇచ్చిన హామీలపై దృష్టిపెట్టాలని కోఆరు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ప్రత్యేక హెూదా దోహదపడుతుందని, రాష్ట్రం స్వయం సమృద్ధి దిశగా ముందుకు సాగుతుందని, ఈమేరకు సానుకూల నిర్ణయం తీసుకోవాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు సీఎం.

5. రాష్ట్రంలో 13 జిల్లాలను 26 జిల్లాలుగా చేశామని, ప్రతి జిల్లాకు కనీసంగా 18 లక్షల జనాభా ఉందని ప్రధానికి తెలిపారు సీఎం జగన్.. ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు గతంలో ఉన్న 11 కాలేజీలకు తోడు అదనంగా మరో 17 కాలేజీల నిర్మాణాలను చేపట్టామని వెల్లడించిన ఆయన.. ఈ కాలేజీలకు తగిన ఆర్థిక సహాయం చేయాలని కోరారు.

6. వైయస్సార్ కడప జిల్లాలో స్టీల్‌ప్లాంట్ నిర్మాణానికి రాష్ట్ర విభజన సందర్భంలో కేంద్ర హామీ ఇచ్చిందని, వెనకబడ్డ రాయలసీమ ప్రాంతంలో జీవనోపాధి మెరుగుపడ్డానికి, జీవన ప్రమాణాలు మెరుగుపడ్డానికి ఈ ప్రాజెక్టు చాలా అవసరమని పీఎంకు తెలిపారు ఏపీ సీఎం.. స్టీల్‌ప్లాంట్‌కు అత్యంత అవసరమైన ముడి ఖనిజంకోసం మూడు గనులను ఏపీ ఎండీసీకి కేటాయించేలా కేంద్ర గనులశాఖకు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

7. ఏపీ పౌరసరఫరాల శాఖకు దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న సబ్సిడీ బకాయిలు రూ.1,702.90 కోట్లను మంజూరుచేయాల్సిందిగా ప్రధానమంత్రిని కోరిన సీఎం. 2012–13 నుంచి రూ. 2017–18 వరకూ ఇవి పెండిగులో ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోడీ దృష్టికి తీసుకెళ్లారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి.

## అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్!

**హైదరాబాద్ :**తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షునిగా ఎంపికయి తర్వాత.. మొదటి సారి మీడియాతో మాట్లాడారు కిషన్ రెడ్డి. పార్టీ ప్రకటన తర్వాత బయటకు వచ్చిన ఆయన.. మీడియాలో వస్తున్న వార్తలపైనా స్పందించారు. ఎలాంటి అలక లేదని.. ఆనందంగానే ఉన్నానని వివరించారా యన. నాలుగో సారి పార్టీ అధ్యక్షుడిగా ఎంపిక అయినట్లు చెబుతూనే.. ఉమ్మడి ఏపీలో రెండు సార్లు.. తెలంగాణ ఏర్పడిన తర్వాత మొదటి అధ్యక్షుడిగా పని చేసిన విషయాన్ని గుర్తు చేశారు కిషన్ రెడ్డి. పార్టీ సిద్ధాంతం కోసం పని చేసే వ్యక్తినని.. పార్టీకి మించింది ఏదీ లేదని తన వైఖరిని స్పష్టం చేశారాయన. ఇప్పటి వరకు పార్టీని ఏదీ అడగలేదని.. అన్నీ పార్టీనే ఇచ్చిందని.. పార్టీ ఏ బాధ్యత ఇచ్చినా సమర్థవంతంగా నిర్వహించటానికి సిద్ధంగా ఉన్నట్లు వివరించారు. కేంద్ర మంత్రి పదవి కూడా ప్రధాని మోదీ పిలిచి ఇచ్చారన్న విషయాన్ని గుర్తు చేశారు కిషన్ రెడ్డి. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకొస్తామని.. జాతీయ, రాష్ట్ర నాయకత్వంతో కలిసి పని చేస్తానని వివరించారాయన. ప్రధాని మోదీ 8వ తేదీ వరంగల్ వస్తున్నారని.. రెండు రోజులు అక్కడే ఉంది ఏర్పాట్లను పరిశీలించనున్నట్లు వెల్లడించారాయన. 8వ తేదీ ప్రధాని మోదీ వస్తున్నారు. 150 ఎకరాల్లో.. వరంగల్ ను రైల్వే కోచ్ ల మ్యానిఫ్యాక్టరింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తున్నారు. దీంతోపాటు 6 వేల కోట్ల విలువైనటువంటి నూతన జాతీయ రహదారులకు భూమి పూజ చేయనున్నారు. ఈ రెండు పెద్ద కార్యక్రమాలు.. తెలంగాణకు వస్తున్నాయి. భద్రకాళి ఆలయంలో పూజల కోసం రిక్వెస్ట్ చేశాం.. సమయాన్ని బట్టి అమ్మవారి దర్శనం ఉండొచ్చు..యూనిరవ్సిటీ ఆర్ట్స్ కాలేజీలోని బహిరంగ సభలో పాల్గొంటారు వర్చువల్ ద్వారా ప్రారంభిస్తారు 9వ తేదీన సౌత్ ఇండియా రాష్ట్రాల ముఖ్య నేతల సమావేశం.. హైదరాబాద్.. కర్ణాటక, కేరళ, పుధిచ్చేరి, ఏపీ, లక్షదీప్, రాష్ట్రాల సమావేశం.. ఉంటుంది..

## జీఎస్టీ అధికారుల కిడ్నాప్ పై నిర్మలా సీతారామన్ సీరియస్

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. సరూర్ నగర్ పరిధిలో జీఎస్టీ అధికారుల కిడ్నాప్ కలకలం రేపింది. ఈ కిడ్నాప్ కేసును పోలీసులు ఛేధించిన ఘటనపై కేంద్రం సీరియస్ అయింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. అధికారుల కిడ్నాప్ ఘటనపై తెలంగాణ పోలీసులను ఆరా తీశారు. అధికారుల కిడ్నాప్ ఉదంతాన్ని తీవ్రంగా ఖండించిన ఆమె.. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీ అంజనీ కుమార్ ను ఫోన్‌లో కోరింది. ఇదిలా ఉంటే.. హైదరాబాద్ సరూర్‌నగర్‌లో జీఎస్టీ అధికారులను కిడ్నాప్ చేసిన ఘటన తెలంగాణలో కలకలం రేపింది. జీఎస్టీ కట్టని షాప్‌ను సీజ్ చేయడానికి వెళ్లిన అధికారి ఆఫీసర్ మణిశర్మ, మరో అధికారి ఆనంద్‌లను.. దుకాణదారు, మరో ముగ్గురితో కలిసి కిడ్నాప్ చేశాడు. అయితే విషయం తెలుసుకున్న పోలీసులు కిడ్నాపర్లను వెంటాడి అధికారులను రక్షించారు. కిడ్నాప్‌కు పాల్పడిన నిందితులు ఫిరోజ్, ముజీఫ్, ముషీర్, ఇంతియాజ్‌లను అరెస్ట్ చేసి వీరిని పోలీసులు రిమాండ్ కు తరలించారు. ఎల్బీనగర్ డీసీపీ సాయిశ్రీ మీడియాతో మాట్లాడుతూ.. శ్రీకృష్ణా నగర్‌లో ఫేక్ జీఎస్టీ నంబర్‌తో జీఎస్టీ కట్టని ఒక స్క్రాప్ గోదాంను సీజ్ చేసేందుకు వెళ్లిన.. ఇంటెలిజెన్స్ ఇన్‌స్పెక్టర్ మణి శర్మతో పాటు ఆనంద్ వెళ్లారు. ఆ టైంలో షాప్ నిర్వాహకుడు సహా మరో ముగ్గురు కలిసి ఓ కార్ లో కిడ్నాప్ చేసినట్లు ఆమె పేర్కొన్నారు. అధికారుల ఐడీ కార్డులు చింపి.. వారిపై దాడి చేసినట్లు డీసీపీ సాయి శ్రీ తెలిపారు. మాకు విషయం తెలియగానే దిల్‌సుఖ్ నగర్ రాజీవ్ చౌక్ వద్ద కిడ్నాపర్స్ ను అదుపులోకి తీసుకున్నట్లు ఆమె వెల్లడించారు. ఒక నిందితుడు ఖాయూం పరారీలో ఉన్నాడు.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం అని డీసీపీ సాయి శ్రీ పేర్కొన్నారు.

## మీకు 83 ఏళ్లు.. రిటైర్ అవుతారా?.. లేదా?

నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ విచ్ఛిన్నం తర్వాత ఆ పార్టీలో నేడు కీలక పరిణామం చోటు చేసుకుంది. తమదే అసలైన పార్టీ అని, తమ వెంటే మెజార్టీ ఎమ్మెల్యేలు ఉన్నారని అజిత్ పవార్, శరద్ పవార్ వర్గాలు పోటాపోటీగా బలప్రదర్శన చేశాయి. ఈ క్రమంలో ముంబైలోని బాంద్రాలో ఎమ్మెల్యేలతో అజిత్ పవార్ సమావేశం కాగా, 35 మంది ఎమ్మెల్యేలు హాజరైనట్లుగా తెలుస్తోంది. ఎనిమిది మంది ఎమ్మెల్సీలు ఉండగా, ఐదుగురు భేటీకి హాజరయ్యారు.
మరోపక్క, ముంబై నారీమన్ పాయింట్ లో సమావేశమైన శరద్ పవార్ వర్గం భేటీకి 13 మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీలు మాత్రమే హాజరయ్యారు. ఎన్సీపీకి మొత్తం 53 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఎమ్మెల్యేల సమావేశంలో అజిత్ వర్గం ఎన్సీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రఫుల్ పటేల్ మాట్లాడుతూ.. కొంతమంది అజిత్ పవార్ పై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. బీజేపీ – ఏక్ నాథ్ షిండే శివసేన కూటమిలో తాము ఎన్సీపీ పార్టీగానే చేరామన్నారు. తమది తిరుగుబాటు కాదన్నారు. తాను ఎప్పుడూ శరద్ పవార్ వెంటే ఉన్నానని, ఇప్పుడు కూడా ఆయన ఆశీస్సులు కోరుకుంటున్నట్లు చెప్పారు. మహారాష్ట్ర ప్రయోజనాల కోసం తాము శివసేన–బీజేపీ కూటమిలో చేరామన్నారు.
ఆ తర్వాత అజిత్ పవార్ మాట్లాడుతూ... శరద్ పవార్ తమకు స్ఫూర్తి అన్నారు. సోనియాగాంధీని ఎదిరించిన నేత శరద్ పవార్ అని ప్రశంసించారు. శరద్ పవార్ నాయకత్వంలో పని చేశానని, ఆయన నుండి ఎంతో నేర్చుకున్నానని చెప్పారు. ప్రభుత్వంలో ఏ పదవినైనా నిర్వహించే సామర్థ్యం తమకు (ఎన్సీపీకి) ఉందన్నారు. ఎన్సీపీ అంటేనే అభివృద్ధి అన్నారు. 2004లో కాంగ్రెస్ కంటే ఎన్సీపీకి ఎక్కువమంది ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి పీఠం మాత్రం తమ పార్టీ కోల్పోయిందన్నారు. ప్రధాని మోదీకి ప్రజల నుండి అపూర్వమైన మద్దతు ఉందని, ఆయనకు భారత్ ఓటు వేస్తోందని ప్రశంసించారు. తాను ఎప్పుడూ కుటుంబ రాజకీయాలు చేయలేదన్నారు. మహారాష్ట్ర దేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగానే ఉండాలన్నారు. ఎన్సీపీ నాయకత్వంలో ఛగన్ భుజ్ లాల్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు.
2019లో శివసేనతో ప్రభుత్వాన్ని శరద్ పవార్ కోరుకోలేదని, అందుకే తమ పార్టీ అధినేత బీజేపీ అధిష్ఠానాన్ని కలిశారని చెప్పారు. 2017లోను వర్ష బంగ్లాలో బీజేపీ పెద్దలను కలిశారని ఆసక్తికర విషయాలు వెల్లడించారు. తమకు మద్దతిచ్చే ఎమ్మెల్యేలు కొంతమంది ఈ సమావేశానికి రాలేదని తెలిపారు. బీజేపీలో 75 ఏళ్లకు నేతలు రిటైర్ అవుతుంటారు. దీనిని ఉటంకిస్తూ, శరద్ ను ఉద్దేశించి అజిత్ పవార్ మాట్లాడుతూ.. 'మీకు 83 ఏళ్లున్నాయి, మీరు రిటైర్ అవుతున్నారా? లేదా?' చెప్పాలని ప్రశ్నించారు.

## కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో బండి సంజయ్ భేటీ

తెలంగాణ భారతీయ జనతా పార్టీలో అనూహ్య మార్పులు చోటు చేసుకుంటున్నాయి. అయితే, బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ కొద్ది సేపటి క్రితం రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కలిశారు. న్యూఢిల్లీలో ఉన్న బండి సంజయ్ అశ్వినీ వైష్ణవ్ కార్యాలయానికి వెళ్లి ఖాజీపేట(హసన్ పర్తి) నుంచి కరీంనగర్ కు కొత్త రైల్వే లైన్ ను నిర్మించాలని ఆయన కోరారు. దీంతో పాటు ఈనెల 8న వరంగల్ లో ఖాజీపేట వ్యాగన్ మ్యానుఫాక్చరింగ్ యూనిట్, పీవోహెచ్ కు సంబంధించి భూమి పూజ చేస్తున్న నేపథ్యంలో ఏర్పాట్లపై అశ్వినీ వైష్ణవ్, బండి సంజయ్ తో చర్చించారు.
అనంతరం ఖాజీపేట(హసన్ పర్తి) నుంచి కరీంనగర్ కు కొత్త రైల్వే లైన్ నిర్మాణానికి సంబంధించి సత్వర చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా బండి సంజయ్ కోరారు. సానుకూలంగా స్పందించిన అశ్వినీ వైష్ణవ్ వెంటనే ప్రాజెక్ట్ సమగ్ర నివేదిక (డీపీఆర్)ను తెప్పించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో బండి సంజయ్ తో పాటు కేంద్ర జలవనరుల శాఖ సలహాదారు వెదిరే శ్రీరాంతో పలువురు నేతలు పాల్గొన్నారు.
తెలంగాణ బీజేపీ కొత్త అధ్యక్షుడు కిషన్ రెడ్డి హైదరాబాద్ కు చేరుకున్నారు.. ఆయనకు తెలంగాణ బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ ఛైర్మన్ ద
ఈటల రాజేందర్, తదితరులు ఘనస్వాగతం పలికారు. అయితే కిషన్ రెడ్డి వెంట బండి సంజయ్ లేకపోవడంతో తెలంగాణ పాలిటిక్స్ లో తీవ్ర చర్చనీయాంశమైంది. వీరిద్దరూ కలిసే హైదరాబాద్‌కు వస్తారని అందరు అనుకున్నారు. కానీ.. కిషన్ రెడ్డి ఒక్కరే రావడంతో పలు అనుమానాలకు దారి తీసింది. అయితే కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌తో మీటింగ్ నేపథ్యంలో చివరి నిమిషంలో బండి సంజయ్ హస్తినలోనే ఆగిపోయారు. కాగా.. తెలంగాణ బీజేపీ నేతలు కీలక సమావేశంలో పాల్గొన్నారు.

## తెలంగాణ నుంచి కేరళకు విమానంలో వెళ్లి మరీ చోరీలు!

- మొదటి పేజీ తరువాయి
విమానాల్లో వస్తుంటాడు. ఇక్కడకు వచ్చాక ఆటోల్లో స్థానికంగా చక్కర్లు కొడుతూ తాళం వేసి ఉన్న ఇళ్లు ఏవో గుర్తిస్తాడు. ఆ తరువాత గూగుల్ మ్యాప్ సాయంతో రాత్రి సమయాల్లో మళ్లీ ఆ ఇళ్లకు వచ్చి చోరీ చేస్తాడు. అతడు కేవలం బంగారు నగలు మాత్రమే చోరీ చేసేవాడు. కానీ, వాటిని ఖమ్మం తీసుకెళ్లేవాడు కాదు. నగలను ఇక్కడే తాకట్టు పెట్టి వచ్చిన డబ్బును వెంటతీసుకెళ్లేవాడు. గత మే నెలలో పద్మనాభ స్వామి ఆలయం సందర్శనకు వచ్చాడు. ఇందుకు జూన్‌లో ప్రణాళిక వేసుకున్నాడు. ఆ ప్రకారం మళ్లీ వచ్చాడు" అని తిరువనంతపురం పోలీస్ కమిషనర్ సీహెచ్ నాగరాజు వెల్లడించారు.

### బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం..

- మొదటి పేజీ తరువాయి
రాష్ట్రాల్లో బుధవారం నుంచి మూడు రోజుల పాటు ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించారు. ఉరుములు మెరుపులతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. తెలంగాణలోని ఆరు జిల్లాలకు భారీ వర్షసూచన చేయడంతో పాటు 19 జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది. నిజామాబాద్, జగిత్యాల, ములుగు, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్‌కర్నూలు, యాదాద్రి, వనపర్తి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. మరోవైపు, ఈ ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ లో మరో రెండు రోజులు వర్షాలు పడతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. కొన్నిచోట్ల పిడుగులు, ఈదురు గాలులతో వానలు కురుస్తాయని హెచ్చరించారు.

## వైఎస్ వివేకా పీఏ పిటిషన్ ను కొట్టివేసిన సుప్రీంకోర్టు

**హైదరాబాద్ :**మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఆయన పీఏ కృష్ణారెడ్డికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఈ కేసులో తనను బాధితుడిగా పరిగణించాలంటూ ఆయన వేసిన పిటిషన్ ను భారత అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ హత్య కేసులో దస్తగిరి అప్రూవర్ గా మారడాన్ని సవాల్ చేసే అధికారం తనకూ ఉన్నట్లు ఆదేశాలు ఇవ్వాలని ఆయన కోర్టును అభ్యర్థించారు. అయితే సుప్రీంకోర్టు దీనిని తోసిపుచ్చింది. ఈ కేసులో జోక్యానికి సిద్ధంగాలేమని వెల్లడించింది. ఇరువర్గాలు తమ వాదనలను హైకోర్టు ఎదుట చెప్పుకోవాలని సూచించింది. దీనిపై తమ అభిప్రాయాలతో సంబంధం లేకుండా హైకోర్టు స్వతంత్రంగా తగిన నిర్ణయం తీసుకోవచ్చునని స్పష్టం చేసింది. రేపు దీనికి సంబంధించి లిఖితపూర్వక ఆదేశాలు జారీ చేస్తామని తెలిపింది.

## సాక్ష్యాలను జేబులో పెట్టుకుని తిరుగుతున్నా.. ఎప్పుడైనా బయటకు తీస్తా

- మొదటి పేజీ తరువాయి
తన జేబులోనే ఉన్నాయని చెపుతూ... జేబులో నుంచి ఒక పెన్ డ్రైవ్ ను బయటకు తీసి చూపించారు. సాక్ష్యాలను తాను జేబులోనే పెట్టుకుని తిరుగుతున్నానని చెప్పారు. ఎప్పుడైనా వాటిని విడుదల చేస్తానని అన్నారు. ఆఫీసర్ల పోస్టింగులకు బాధ్యత గల మంత్రి డబ్బులు ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు. ప్రజల సమస్యల గురించి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని... ఈ అంశాన్ని తాము అసెంబ్లీలో లేవనెత్తుతామని చెప్పారు.

## ఇలా చేస్తే రూ.15కే లీటర్ పెట్రోల్

- మొదటి పేజీ తరువాయి
గురించి పలు కీలక వివరాలు వెల్లడించారు.
"రైతులు కేవలం అన్నదాతలే కాదు, శక్తిదాతలు కూడా కాగలరని మా ప్రభుత్వం నమ్ముతోంది. త్వరలో దేశంలోని వాహనాలు 60 శాతం ఇథనాల్ కలిగిన ఇంధనతో పరుగులు పెడతాయి. మరో 40 శాతం రవాణా ఖర్చుకు విద్యుత్ కూడా జతచేస్తే దేశంలో పెట్రోల్ సగటున లీటరు రూ.15కే లభిస్తుంది. ఇది సామాన్యులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది" అని ఆయన చెప్పుకొచ్చారు. ఇథనాల్ ఆధారిత ఇంధనంతో కాలుష్యం తగ్గడమే కాకుండా ఇంధన దిగుమతులు కూడా తగ్గుతాయని చెప్పారు. దిగుమతులపై ప్రస్తుతం కర్చు చేస్తున్న రూ.16 లక్షల కోట్లను రైతు శ్రేయస్సు కోసం వినియోగించవచ్చని చెప్పారు. అంతకుముసుపు, నితిన్ గడ్కరీ ప్రతాప్‌ఘడ్‌లో రూ. 5600 కోట్లతో చేపట్టనున్న 11 జాతీయ రహదారుల ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు.

## బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా రాజగోపాల్ రెడ్డి నియామకం

గత ఏడాది కాంగ్రెస్ పార్టీ నుండి వచ్చి, మునుగోడు ఎన్నికల్లో పార్టీ తరఫున పోటీ చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా నియమించింది. ఈ మేరకు పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు మరో ఐదారు నెలల గడవు మాత్రమే ఉంది. ఈ సమయంలో పార్టీ అధిష్ఠానం కీలక మార్పులకు శ్రీకారం చుట్టింది. జాతీయ కార్యవర్గ సభ్యుడిగా రాజగోపాల్ రెడ్డి నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ఓ ప్రకటనలో తెలిపారు. నిన్న బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా కిషన్ రెడ్డిని, అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ కమిటీ ఛైర్మన్ గా ఈటల రాజేందర్ ను అధిష్ఠానం నియమించింది.


## బండి సంజయ్‌తో గ్యాప్ లేదు.. కిషన్ రెడ్డితో సత్సంబంధాలున్నాయి

- మొదటి పేజీ తరువాయి
తన శక్తిమేరకు పార్టీ కోసం ప్రయత్నాలు చేస్తానన్నారు. బీఆర్ఎస్ ను, కేసీఆర్ ను ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.
కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపు తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో మార్పులపై స్పందిస్తూ... రాజకీయాల్లో ఎత్తుపల్లాలు సహజమేనని, కానీ కేసీఆర్ ను ఓడించే పార్టీ ఏదనే విషయమై ఇప్పటికే ప్రజలకు తెలిసి వచ్చిందన్నారు. బీజేపీ మాత్రమే బీఆర్ఎస్ ను కట్టడి చేయగలుగుతుంది, ఓడిస్తుందని ప్రజలు తెలుసుకున్నారన్నారు. ఈ ఆరు నెలల కాలంలో పార్టీ నాయకులమంతా కలిసికట్టుగా పనిచేస్తామన్నారు.
తాను పరిణితి కలిగిన రాజకీయ నాయకుడినని, తనకు బండి సంజయ్ సహా ఎవరితోను గ్యాప్ లేదన్నారు. కిషన్ రెడ్డితో తనకు ఇరవయ్యేళ్ల స్నేహం ఉందని, శాసనసభా పక్ష నేతగా తమతో కలిసి పని చేశారని గుర్తు చేశారు. బీజేపీ నుండి ఎవరూ వెళ్లిపోవడం లేదన్నారు. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడానికి తమవంతు ప్రయత్నాలు చేస్తామన్నారు. గత లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ నాలుగు లోక్ సభ స్థానాలు గెలిచిందని, ఆ తర్వాత దుబ్బాక, హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో గెలిచామన్నారు. మునుగోడులో తాము రెండో స్థానంలో నిలిచామని, జీహెచ్ఎంసీ ఎన్నికల్లోను తామే గెలిచామన్నారు. తెలంగాణ ప్రజలారా.. మీకు అండగా నేనున్నా.. కుటుంబ, వారసత్వ రాజకీయాలకు ముగింపు పలకాలని వరంగల్ సభలో ప్రధాని మోదీ సందేశమస్తారన్నారు.

## అప్రమత్తంగా ఉండండి

ఈ వారాంతం నుండి భారీ వర్ష సూచన నేపథ్యంలో జీహెచ్ఎంసీ అధికారులు అన్నిరకాలుగా సిద్ధంగా ఉండాలని మంత్రి కేటీఆర్ సూచించారు. జీహెచ్ఎంసీ పరిధిలో ప్రారంభించిన వార్డు కార్యాలయాల వ్యవస్థపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... వర్షాకాలం నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. అంతర్గత విభాగాలతో పాటు ఇతర శాఖలతో కలిసి వర్షాల వల్ల ఎదురయ్యే పరిస్థితులను ఎదుర్కోవడానికి సమన్వయంతో పని చేయాలన్నారు.
పారిశుద్ధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అత్యంత కీలకమైన పారిశుద్ధ్య కార్మికులతో సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎక్కడికక్కడ అధికారులు పారిశుద్ధ్య కార్మికులతో భోజన సమావేశాలు ఏర్పాటు చేసుకొని, వారి సేవలకు అభినందనలు తెలుపుతూనే, నగర పారిశుద్ధ్యాన్ని మరింతగా మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేయాలన్నారు.

# జీడిమెట్ల డివిజన్ లోమార్పు కోసం ఇంటింటికి కాంగ్రెస్ పాదయాత్ర





● టి పి సి సి రాష్ట్ర కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి

**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :** పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయంకుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మార్పు కోసం ఇంటింటికీ కాంగ్రెస్ పాదయాత్ర చేస్తున్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ లోని అంబేద్కర్ నగర్, కాలనీ ఫేస్-1,చెరుకుపల్లి డౌన్ మరియు కల్పనా సొసైటి ప్రాంతాలలో పాదయాత్ర చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఏఐసిసి నాయకులు రాహుల్ గాంధీ ఖమ్మం లో నిర్వహించిన బహిరంగ సభలో పేద ప్రజలకు ఇచ్చిన నెలకు 4000/- రూపాయల పెన్షన్ గురించి వివరించి ఒక ప్రత్యేక పోస్టర్ ను విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన పేదవారందరికి,వితంతువులకు,వికలాంగులకు,బీడీ కార్మికులకు,ఒంటరి మహిళలకు,కళ్ళు గీత కార్మికులకు,చేనేత కార్మికులకు,ఎయిడ్స్ భాదితులకు మరియు పీలేరియా/డయాలసిస్ పేషెంట్లకు నెలకు 4000/- రూపాయల పెన్షన్ ఇవ్వడానికి కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకున్నదని,ఈ సారి వచ్చే ఎలెక్షన్లలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించగానే పేద ప్రజలందరిని ఆదుకుంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బౌరంపెట్ మాజీ సర్పంచ్ మిద్దెల యాది రెడ్డి, ఎఐసిసి హ్యూమన్ రైట్స్ రాష్ట్ర యువజన అధ్యక్షులు,131 జీడిమెట్ల డివిజన్ ఇంచార్జ్ ఇరుగు రాధ కృష్ణ,131జీడిమెట్ల డివిజన్ సేవాదళ్ చైర్మన్ నవీన్,రహీమ్, భీమ్ రావు,అరుణ, దుందిగల్ మునిసిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతకింది సురేష్,ఖాజా భాయ్,జలీల్ ఖాన్,ఖాన్ సాబ్,యువజన కాంగ్రెస్ నాయకులు మాదిరెడ్డి అరుణ్ రెడ్డి మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హత్య చేసిన నిందితుడికి జీవిత ఖైదీ..

**శుభ తెలంగాణ :** కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రానికి చెందిన వ్యక్తి హత్య చేసి ఆభరణాలు దొంగలించిన కేసులో నిందితులకు జీవిత ఖైది శిక్ష, 1000 జరిమానా వేధించిన

పిట్లం గ్రామం/మండలానికి చెందిన పాల్త్య హరి %ూ/శీ% గోప్య, కులం: ఎస్టీ (లంబాడి), వృత్తి: ట్రాక్టర్ డ్రైవర్ గారు తేది 06.08.2021 ఉదయం 7 గంటల సమయంలో ట్రాక్టర్లో కంకర తీసుకురావడానికి వెళ్ళడం జరిగినది. అదే రోజు సాయంత్రం 3 గం. లకు తిరిగి ఇంటికి వచ్చి చూడగా అతని భార్య పాల్త్యా చిట్టి, వ:34 సం.లు, ఇంట్లో కనిపించలేదు. తెలిసిన వారందరికీ, బంధువులకు అడిగిన, మరుసటి రోజు గడిచిన కూడా బార్య ఆచూకీ తెలియలేదు. తేది 09.08.2021 నాడు ఉదయం 7 గంటలకు ఎలిమెలకుంట పిట్లం గ్రామం, 161-జాతీయ రహదారికి సమీపంలో ఉన్న ఎల్లిమెలకుంట వద్ద ఒక మహిళ మృతదేహం ఉన్నదని తెలిసి అక్కడికి వెళ్ళి చూసి ఆమె తన భార్య పాల్త్యా చిట్టి అని గుర్తించి పిట్లం పోలీస్ స్టేషన్ నందు ధరఖాస్తు చేయగా వెంటనే నేరం నెంబర్ : 114/2021 అనుమానస్పద మృతి నందు కేసు నమోదు చేసి విచారణ ప్రారంబించడం జరిగినది. సాంకేతిక పరజ్ఞానం ఆధారముగా %ూ%1- సయ్యద్ అహ్మద్ %ూ/శీ% గౌస్, వ.28 సం. లు, లేబర్ %=/శీ% మత్తమాల గ్రామం, ఎల్లారెడ్డి మండలం %ూ2-దీ%. దత్తు %ూ/శీ% సాయిలు, వ.26 సం. లు, లేబర్ %=/శీ% శాంతినగర్, పిట్లం మండలంకు చెందిన వారిని నిందితులుగా గుర్తించి పట్టకొని విచారించగ తామే మృతురాలు పాల్త్యా చిట్టి తో పరిచయం/శారీరిక సంబందం ఉండి నమ్మించి నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్ళి ఆమెపై గల నగలను దొంగిలించి చాకుతో పొడిచి హత్య చేసినామని ఒప్పుకొనగా అరెస్ట్ చేసి కోర్టు యొక్క ఆర్డర్ మేరకు హత్యా నేరం కేసులో రిమండ్ కి పంపడం జరిగినది. పూర్తి సాక్షాధారాలను సేకరించి నేరస్తులపై అభియోగ పత్రము కోర్టు యందు సమర్పించగ ఇట్టి కేసును గౌరవ న్యాయమూర్తి శ్రీ. టి. శ్రీనివాస్, 2 వ. జిల్లా మరియు సెషన్స్ జడ్జ్ కోర్టు (%ూజ-ూ(ూూ)ూజు%) నిజామాబాద్ గారు సాక్షులను విచారించి, సాక్షాధారాలను పరిశీలించి నేరం నిరూపణ అయిన0దున నేరస్థులకు హత్య నేరానికి గాను యావజ్జీవ కారాగర శిక్షా, ఆభరణాల దొంగలించినందులకు 3 సం. లు జైలు శిక్ష మరియు 1000 రూపాయల జరిమానా విధించినారు. సరియగు పద్దతి లో పరిశోధన చేసిన అధికారులు రంజిత్ %ూ×%, చంద్రశేకర్, %జ×% బాన్సువాడ రూరల్, జైపాల్ రెడ్డి %ఇూ% గార్లను ఆదేవిధముగా సాక్షులను త్వరితగతిన కోర్టు యందు హాజరుపరిచి, పర్యవేక్షించిన ప్రస్తుత పిట్లం %ూ×% విజయ్, %జ×% బాన్సువాడ రూరల్ మురళి మరియు జగన్నాథ రెడ్డి-%ఇూ% బాన్సువాడ, పోలీసు తరపున వాదనలు వినిపించిన %ుూ% శ్రీమతి. ఎలేటి కవిత రెడ్డి మరియు కోర్ట్ కానిస్టేబుల్స్ కిషన్, కోర్టు లైసనింగ్ అధికారి హన్మాండ్లు గార్లను కామారెడ్డి జిల్లా %ంజూ% గారు ప్రత్యేకంగా అబినందించారు.

## ఘనంగా కర్మాన్ ఘాట్లో ట్రీ హౌస్ హెూటల్ ప్రారంభోత్సవం...

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి...
- నిర్వాహకులు విజయ్, వినోద్...



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** ఎల్బీనగర్ నియోజకవర్గం లింగోజిగూడ డివిజన్ పరిధిలోని కర్మన్ఘట్ ప్రధాన రహదారిపై నూతనంగా నిర్మించిన ట్రీ హౌస్ హెూటల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెూటల్కు వచ్చే వారికి నాణ్యమైన భోజనం అందించాలి, మధ్యతరగతి ప్రజలకు రేట్లు అందుబాటులో ఉండాలని సూచించారు. నిర్వాహకులు విజయ్, వినోద్ లను అభినందించారు.

## పేద ప్రజలు వేసుకున్న ఇండ్లకు అనుకూలంగా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన హైకోర్టు



**శుభ తెలంగాణ :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మియాపూర్ డివిజన్ పరిధిలో నడిగడ్డ తండాలో గత 40 సంవత్సరాల నుండి దాదాపు 800 కుటుంబాలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వెనుకబడిన వర్గాల పేద ప్రజలు స్థిర నివాసాలు ఏర్పరచుకొని ఉంటున్నారు 2016 సంవత్సరంలో సీఆర్పీఎఫ్ బెటాలియన్ ఈ భూమి మాకు కేటాయించబడింది అని నడిగడ్డ తండా ముందు చెక్పోస్ట్ ఏర్పాటు చేసుకుని ఉండి పాత ఇండ్లను కూడా పునర్నిర్మాణం చేయనీయకుండా అడ్డుకోవడం జరుగుతుంది.అలాగే సుభాష్ చంద్రబోస్ నగర్ ఓంకార్ నగర్ వాసులకు కూడ వర్షకాలంలో కురిసిన భారీ వర్షాల కారణంగా గతంలో నిర్మించుకున్న కూలిపోయిన పాత ఇండ్లు .తిరిగి నిర్మాణం చేపడుదాం అంటే నిర్మాణానికి సంబంధించిన మెటీరియల్స్ లోపలికి రానివ్వకుండా అడ్డుకొని సీఆర్పీఎఫ్ బెటాలియన్ వాళ్లు కూల్చివేయడం జరుగుతుంది. గౌరవ శ్రీ గజ్జల యోగానంద గారు శేర్లింగంపల్లి అసెంబ్లీ కాంటెస్టెంట్ ఎమ్మెల్యే గజ్జల యోగానంద్ పూర్తి సహకారంతో ఈరోజు హైకోర్టులో ప్రజావాజ్యం ( పిల్) పిటిషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా యోగానంద్ కి మూడు బస్తీల ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము కార్యక్రమం లో అల్ ఇండియా బంజారా సేవ సంఘ్ (%ూ×దీూ% ) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి దశరత్ నాయక్ నడిగడ్డ తాండ గిరిజన సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నాయిని రత్న కుమార్, ఓంకార్ నగర్ నాయకులు పత్తి భాషా శివ పాల్గొన్నారు.

## మైనర్ బాలిక కిడ్నాప్, అత్యాచార ఘటన..




**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :**హయత్ నగర్ ఠాణా పరిధిలో నిన్న రాత్రి చోటు చేసుకున్న ఘటన మైనర్ బాలిక పై కిడ్నాప్, అత్యాచార సంఘటనలో నగర్ ఠాణాలో డిసిపి సాయిశ్రీ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాత్రి సమయంలో ఇద్దరు అపరిచిత వ్యక్తులు మైనర్ అమ్మాయిని అడ్రస్ అడిగి బైక్ మీద ఎక్కించుకొని నిర్మానుష్య ప్రదేశంలోకి తీసుకెళ్లి అత్యాచారం చేయబోతుండగా ఆమె ప్రతిఘటించి తప్పించుకొని రోడ్డుపైకి పరిగెత్తుకుంటూ వచ్చింది. చుట్టుపక్కన ఉన్న దాబా దగ్గర హిజ్రా సాయంతో తల్లిదండ్రులకు, 100 కు ఫోన్ చేయగా హయత్ నగర్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని అమ్మాయిని కాపాడి ఆసుపత్రిలో చేర్పించారు. ఆ ఇద్దరిని పట్టుకోవడానికి టీమ్స్ ని ఏర్పాటు చేశామన్నారు. ప్రాథమికంగా కేసు దర్యాప్తులో ఉన్నదని తెలిపారు. ఈ సమావేశంలో హయత్ నగర్ ఇన్స్పెక్టర్ హెచ్ వెంకటేశ్వర్లు, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ నిరంజన్, పోలీస్ సిబ్బంది హాజరయ్యారు.

## చర్చికాంపౌండ్ అంగన్వాడి సెంటర్ లో విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న స్థానిక కౌన్సిలర్ జ్యోతి శ్రీ విద్య



**శుభ తెలంగాణ :**సూర్యాపేట జిల్లా కేంద్రంలోని చర్చికాంపౌండ్ అంగన్వాడీ కేంద్రంలో కొడిదల మనస్విని,వరికుప్పల వర్షిణి లకు వార్డు కౌన్సిలర్ శ్రీమతి జ్యోతి కరుణాకర్ లు అక్షరాభ్యాసం చేయించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ యాతాకుల రుద్రమదేవి, ఆయా జరీనా, తల్లి దండ్రులు కొడిదల అశోక్ - మౌనిక, వరికుప్పల నాగేశ్వరరావు-నాగలక్ష్మి , తల్లులు యమున, అనిఫా, ప్రశాంతి,మస్రత్,రజియా,సలోమీ, రేణుక, కవిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యం-భానోత్ విజయలక్ష్మి.



**శుభ తెలంగాణ :**మహబూబాబాద్ జిల్లా బయ్యారం:... మండలాలలో పలు గ్రామాలలో ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు భానోత్ విజయలక్ష్మి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాసమస్యలు ఏమైనా కానీ పరిష్కారం కావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేశారని రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అర్హులైన ప్రతి ఒక్కరికి మంజూరు చేస్తారని ఇళ్ల స్థలాలు ఉన్నవారికి ఐదు లక్షలు గృహ నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని ఇరు మండలాలకు చెందిన సాగునీటి అవస్థలు పోవాలంటే బయ్యారం పెద్ద చెరువును బ్యాలెన్స్ రిజర్వాయర్ గా చేయాలంటే కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని ఆమె తెలిపారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం సాధారణ ప్రజలపై అనేక బారాలు మోపుతూ అభివృద్ధి లేకుండానే వందేళ్ళ కంటే అభివృద్ధి ఘనంగా జరిగిందని దశాబ్ది ఉత్సవాలు అట్టహాసంగా జరిపిన ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని ఆ ఉత్సవాలకు పెట్టిన ఖర్చులో 20వ,వంతు చెరువు కాలువల మరమ్మతులకు పెట్టిన కొంత మేర సమస్య పరిష్కారం అయ్యేదని తెలిపారు. 70 సంవత్సరాల క్రితం గార్ల రాంపురం గ్రామాల మధ్య పాకాల ఏరు పై రాకపోకల నిమిత్తం అప్పుడున్న ప్రభుత్వం ఎంతో కొంత అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా లోయర్ బ్రిడ్జి నిర్మాణం చేశారు కానీ ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో ఆ బ్రిడ్జి వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్న ప్రస్తుతం ఉన్న తెలంగాణ రాష్ట్ర సమితి ఒక్క రూపాయి కూడా పెట్టట్లేదని ప్రాణాలు పోయిన పర్లేదు అనుకునే తీరుగా వ్యవహరిస్తుందని ఆరోపించారు.

ఈ సందర్భంగా పోడు ఎస్సీ ఎస్టీ బీసీ సబ్ ప్లాన్ నిధులు దారులు మళ్ళించారని, అర్హతను బట్టి కాకుండా ఆ పార్టీ సభ్యులు అయి ఉంటే చాలు అనుకుంటా ఇష్టం వచ్చినట్టు నిధులను వ్యర్థం చేశారని గార్ల బయ్యారం మండలాల అభివృద్ధిని పూర్తిగా మర్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గార్ల బయ్యారం మండలాల కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## బంగారు తెలంగాణగా మార్చిన కేసీఆర్ .....విప్ రేగా



**బూర్గంపహాడ్ శుభ తెలంగాణ :**1593 మంది రైతులకు 4793 ఎకరాలకు సంబంధించిన పోడు పట్టాలు పంపిణీ ప్రభుత్వ విప్ రేగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,పినపాక శాసనసభ్యులు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మండలంలోని 11 గ్రామపంచాయతీకి చెందిన 1593 మంది రైతులకు 4793 ఎకరాలకు సంబంధించిన పోడు భూముల పట్టాలను ప్రజా ప్రతినిధులతో కలిసి వారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.

**ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ**

పోడు భూములకు పట్టా పాస్ పుస్తకాల పంపిణీతో ఇక గిరిజనులకే పోడు భూములపై పూర్తి హక్కులు లభించాయని ఆయన అన్నారు.బిక్కు బిక్కుమంటూ పంట పండించే దుస్థితి దూరమైంది అన్నారు.పట్టాల పంపిణీతో యాజమానులుగా మారిన గిరిజనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా ధైర్యంగా పంటలు సాగు చేసుకోవచ్చని సూచించారు.

దేశానికి స్వాతంత్రం వచ్చినప్పుడు...

తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు....కలిగిన ఆనందం ప్రస్తుతం గిరిజన రైతులకు పోడు పట్టాల పంపిణీ కార్యక్రమంతో అంతే ఆనందం కలిగింది అన్నారు.పట్టాల పంపిణీతో రైతుబంధు,రైతు బీమా బ్యాంకు ద్వారా వచ్చే లోన్లు పొందవచ్చని తెలిపారు.

పోడు భూములలో వ్యవసాయం చేసుకుంటున్న గిరిజనులకు లబ్ధి చేకూర్చాలనే తపనతో సీఎం కేసీఆర్ పట్టాల పంపిణీ చేపట్టారని అన్నారు.పోడు భూములలో వ్యవసాయం సాగు చేసుకుంటున్న గిరిజనలకు శాశ్వత పరిష్కారం చూపేదందుకు పట్టాలను అందజేస్తున్నామని తెలిపారు.

పోడు పట్టాలు పంపిణీ చేసి గిరిజనుల దశాబ్దాల కల నెరవేర్చిన ఘనత సీఎం కేసీఆర్ దేనని అన్నారు.

తెలంగాణలో అమలవుతున్న పథకాలు దేశంలో ఎక్కడా లేవన్నారు రైతులకు పట్టాలి ఇవ్వడంతో పాటు కేసులు ఎత్తేసామని రైతుబంధు,రైతు బీమా,ఉచిత విద్యుత్ కూడా సరఫరా చేస్తున్నామని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం అదిలాబాద్ నుంచి అశ్వారావుపేట వరకు ప్రధానంగా ఉన్న పోడు భూమి సమస్యలపై నాడు సీఎం కేసీఆర్ మాట ఇచ్చారని నేడు పోడు భూములు పట్టాలి ఇచ్చి మాట నిలబెట్టుకున్నాడని రేగా అన్నారు.

ఆదివాసీల ఆరాధ్య దైవం కొమురం భీం ఆనాడు జల్ జంగల్ జమీన్ కోసం పోరాటం చేయగా తెలంగాణ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ కొమరం భీం ఆశయాలు నెరవేరుస్తున్నారని అన్నారు. గిరిజనుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆదివాసి పండగలకు ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు.

# సీపీఎం పోరాట ఫలితంగా మళ్ళీ 10 గ్రామాలు ముంపు జాబితాలోకి



**కుక్కునూరు శుభ తెలంగాణ :** బుధవారం నాడు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో విజయవాడ ఇరిగేషన్ కార్యాలయంలో నీటి పారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు సమక్షంలో మహాపాదయాత్ర లో గుర్తించిన సమస్యలు పై సీపీఎం నాయకులతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా వై.నాగేంద్రరావు ప్రకటన విడుదల చేస్తూ... పోలవరం ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జూన్ 20 నుండి జూలై 4 వరకు నెల్లిపాక నుండి విజయవాడ వరకు సాగిన పాదయాత్ర విజయవంతంగా మంగళవారం నాడు మహా ధర్నాతో ముగిసిందని అన్నారు. ఈ పాదయాత్రలో గుర్తించిన నిర్వాసితుల సమస్యలు పై చర్చించడానికి బుధవారం నాడు విజయవాడలో ఇరిగేషన్ కార్యాలయం కి సీపీఎం నాయకులను చర్చలకు పిలవడంతో చర్చలు జరిగాయి అని అన్నారు. గతంలో మండలంలోని 41.15 కాంటూర్ ముంపునకు గురవుతున్న 10 గ్రామాలను చేర్చినట్టు చేర్చి తొలిగించిన గ్రామాలను తిరిగి 41.15 కాంటూర్ లో చేర్చాలని కోరడంతో కౌండిన్యముక్తి, మాధవరం, యల్లప్పగూడెం, బెస్తగూడెం, ఆంబోతులగూడెం చేరువుకొమ్ముగూడెం, ముత్యాలంపాడు ఎర్రబోరు, గుండంబోరు, రావిగూడెం గ్రామాలను ఈ రోజు నీటి పారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు చేర్చారని అన్నారు. ఈ గ్రామలని చేర్చినందుకు రాంబాబు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని నాగేంద్రరావు అన్నారు. మండలం మొత్తాన్ని యూనిట్ గా తీసుకుని పరిహారం చెల్లించాలని, గోదావరి వరదలకు డ్యామేజి అయిన ఇళ్లకు నష్టపరిహారం చెల్లించాలని, మొదటి తరలించునున్న గ్రామాలకు పూర్తి పరిహారం చెల్లించాలని, నిర్వాసితులు ఎదుర్కుంటున్న ప్రతి సమస్య పరిష్కరించాలని నీటిపారుదల శాఖ మంత్రితో మాట్లాడటం జరిగిందని ఆయన ముఖ్యమంత్రి తో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు అని అన్నారు. నిర్వాసితుల సమస్యలు పరిష్కరించెంత వరకు సీపీఎం పోరాటం ఆగదని, పొరటంతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని, నాగేంద్రరావు అన్నారు.

ప్రకటన విడుదల చేసిన వారిలో సీపీఎం మండల కమిటీ సభ్యులు యర్రం సాయికిరణ్, షేక్ వలిపాషా,మేడిపల్లి బాబు తదితరులు ఉన్నారు.

# నలంద యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చెయ్యాలి..

- విద్యార్థి సంఘాల డిమాండ్
- ఎస్సి విద్యార్థి సమాఖ్య పంతం విజయేందర్, టి యస్ ఎఫ్ వెలిశాల శ్యామ్ డిమాండ్



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :** తొర్రుర్ కేంద్రంలోని నలంద పాఠశాల యజమాన్యం పై క్రిమినల్ కేసులను నమోదు చేసి,పాఠశాలను సీజ్ చెయ్యాలని ఎస్సి విద్యార్థి సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు పంతం విజయేందర్,టి యస్ యాఫ్ రాష్ట్ర నాయకులు వెలిశాల శ్యామ్ డిమాండ్ చేసారు బుధవారం జరిగిన విద్యార్థుల సమావేశంలో మాట్లాడుతూ తొర్రుర్ నలంద పాఠశాలకు1 నుండి ఐదు వరకుఎలాంటి పర్మిషన్ లేకున్నా విద్యార్థిలను అడ్మషన్ చేసుకుంటూ,నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని అన్నారు,అధికారులు పర్మిషన్ లేదని పత్రిక ప్రకటన చేసిన ఇష్టారాజ్యంగా అడ్మిషన్లు చేసుకుంటున్న నలంద యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేసి,పాఠశాలను వెంటనే మూసివేయాలని డిమాండ్ చేశారు, లేని సంఘాలు పల ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారూ ఈ కార్యక్రమంలో వెంకట్,రసమేష్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు..

# వీఆర్ఏల హామీలు నెరవేరుస్తానన్న రాష్ట్ర ప్రభుత్వ మాటలు నిలబెట్టుకోవాలి.

**వీఆర్ఏ జేఏసీ జిల్లా జనరల్ సెక్రెటరీ దూగుంట్ల శ్రీనివాసరావు.**



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :** దశాబ్ది ఉత్సవాల అనంతరం వీఆర్ఏలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తానని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వ మాటలు నిలబెట్టుకొని వీఆర్ఏ కుటుంబాలలో వెలుగులు నింపాలని వీఆర్ఏ జేఏసీ జిల్లా జనరల్ సెక్రెటరీ దూగుంట్ల శ్రీనివాసరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్ఏ జేఏసీ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో దూగుంట్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ అడగందే అమ్మయినా అన్నం పెట్టదని అంటారు కానీ మేము అడగకుండానే మాకు పే స్కేలు, వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు అర్హత కలిగిన వీఆర్ఏలకు ప్రమోషన్లు ఇస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి కళ్ళకుంట్ల చంద్రశేఖర రావు మా పాలిట దేవుడని అన్నారు. దశాబ్ది ఉత్సవాల అనంతరం మీ హామీలు అమలు చేస్తానని మాట ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మా హామీలను అమలు చేసి వీఆర్ఏ కుటుంబాలలో పండగ వాతావరణాన్ని కలగజేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో వీఆర్ఏ జేఏసీ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ కంభంపాటి సతీష్, వీఆర్ఏ జేఏసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గార రత్తయ్య, వీఆర్ఏ జేఏసీ మహిళా తొర్రూరు డివిజన్ అధ్యక్షురాలు శిరీష, వీఆర్ఏలు మహబూబ్ పాషా, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఈటెల రాజేందర్ గారికి ఘన సన్మానం -చింతపల్లి మండల బిజేపి నాయకులు



**శుభ తెలంగాణ :** చింతపల్లి మండలంలోని బిజేపినాయకులు కలిసి ఈటెల రాజేందర్ గారికి చింతపల్లి మండల శాఖ నుండి ఘనంగా శాలువా తో ఘనంగా సన్మానం చేశారు భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిటీ నిర్వాహక చైర్మన్ గా నియమించబడిన హుజురాబాద్ శాసనసభ్యులు ఈటల రాజేందర్ గారికి చింతపల్లి బిజెపి మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు వారు మాట్లాడుతూ ఈటెల సమర్థ నాయకత్వంలో ప్రత్యర్థి పార్టీల ఎత్తులకు పై ఎత్తులు వ్యూహాత్మక మార్గదర్శకం రాజకీయ చాణిక్య అనుభవంతో బిజెపి ఒక శక్తిగా ఎదిగి వచ్చే ఎన్నికల్లో అధికారాన్ని చేజిక్కించుకుంటుందని వారు విశ్వాసం తెలియజేశారు ఈ కార్యక్రమంలో పోలేపల్లి గ్రామ సర్పంచ్ కాసోజు బ్రహ్మాచారి ,బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గోపిడి అనిల్ రెడ్డి , గొట్టే పర్వతాలు,, లక్ష్మణ్ సాగర్,, బాలరాజ్ ,, పిట్టల శ్రీను తదితర కార్యకర్త మిత్రులు ఉన్నారు

# సోషల్ సైన్స్ డిను గా పదవి బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ తాళ్లపల్లి మనోహర్

- శుభాకాంక్షలు తెలియజేసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు మంగళ పెళ్లి హుస్సేన్



**శుభ తెలంగాణ :** బుధవారం నాడు కాకతీయ యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ హిస్టరీ అండ్ టూరిజ మేనేజ్మెంట్ ప్రొఫెసర్ తాళ్లపల్లి మనోహర్ ఈరోజు సోషల్ సైన్స్ డీన్ గా పదవి బాధ్యతలు స్వీకరించినందుకు వారిని హృదయపూర్వకంగా కలిసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు మంగళ పెళ్లి హుస్సేన్, చరిత్ర శాఖ అధిపతిగా అదనపు బాధ్యతలు స్వీకరించినందుకు సంతోషకరమైన విషయం అని ఈ సందర్భంగా గుర్తు చేయడం జరిగింది, గతంలో బి ఓ ఎస్ గా, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ గా కాకతీయ యూనివర్సిటీ లో సేవలందించడం జరిగింది, కావున ఇప్పుడు ఈ పదవి రావడము చరిత్ర రీసెర్చ్ స్కాలర్స్ విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు,

# నిరుపేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలి

**హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్**

**విద్యార్థిని విద్యార్థుల జీవితాలతో ఆటలాడవద్దు నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ డిమాండ్**



**శుభ తెలంగాణ :** మహబూబాబాద్ జిల్లా జులై 05 బుధవారం నాడు జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు మంగళ పెళ్లి హుస్సేన్ జిల్లా అడ్మినిస్ట్రేషన్ ఆఫీసులో ఆయన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు చదువులకు ఆటంకం కలగకుండా ఉండాలంటే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ను వెంటనే విడుదల చేయాలా నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు మంగళ పెళ్లి హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు విద్యార్థులు ఉన్నంత చదువులు చదివి బాగుపడాలి అంటే కచ్చితంగా చదువుకు కావలసిన ఫీజు రియంబర్స్మెంట్ అవసరమని ఈ సందర్భంగా గుర్తు చేశారు, చాలామంది విద్యార్థులు రియంబర్స్మెంట్ సకాలంలో విడుదల కాక కాలేజీ యాజమాన్యాల తో సతమతమవుతున్నారని అన్నారు, విద్య లేకపోతే అభివృద్ధి లేదని ఇతర రాష్ట్రాలతో దేశాలతో పోటీపడే అవకాశాలు రోజురోజు తగ్గుతున్నాయని వారిని అధిగమించాలంటే విద్యార్థులకు చదువు కావలసిన రియంబర్స్మెంట్ ఎంతైనా అవసరం ఉందని విద్యను గుర్తించి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు,

# ధనార్జనే లక్ష్యంగా రెచ్చిపోతున్న ముగ్గురు లేడీ డాన్లు.



**పచ్చని కాపురాలలో చిచ్చు పెడుతూ సొమ్ము చేసుకుంటున్న ఆ ముగ్గురు మహిళలు.**

**గొడవలతో సతమతమవుతున్న భార్యాభర్తలే ఆ ముగ్గురి మహిళల టార్గెట్.**

**లవ్ ఎఫైర్ పెట్టుకున్న యువతీ యువకుల పై సంపాదనే ఆ ముగ్గురు మహిళల లక్ష్యం.**

**పోలీస్ స్టేషన్ అడ్డాగా గొడవలను తెలుసుకునేందుకు ఏజెంట్ గా మరో మహిళను పెట్టుకున్న వైనం.**

**వీరి ఆగడాలను అదుపు చేయాలని మోసపోయిన బాధితుల ఆవేదన.. ఆరోపణ.**

**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్ర పరిధిలో అక్రమ సంపాదనే లక్ష్యంగా పచ్చని కుటుంబాల్లో చిచ్చు పెడుతూ ఆ గొడవలను ఇరు వర్గాలను కూర్చోబెట్టి మాట్లాడుతూ ఇటు వీరి దగ్గర అటు వారి దగ్గర డబ్బులు వసూలు చేస్తూ అక్రమ సంపాదనకు తెగబడిపోతున్న ఆ ముగ్గురి మహిళల ఆగడాలను తొర్రూరు పట్టణ మరియు డివిజన్ పరిధిలోని ప్రజలు తట్టుకోలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ ఆరోపిస్తున్నారు. బయటకు వచ్చి వారిపై కేసులు పెడదామన్నా ఏది ఎటువైపు దారితీస్తుందోనని ఆందోళన చెందుతూ ఫిర్యాదు చేయలేని పరిస్థితుల్లో బిక్కుబిక్కుమంటూ ఆ ముగ్గురు మహిళలు ఎంత డబ్బులు అడిగితే అంత ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు తప్ప వేరు చేస్తున్న ఆగడాలపై మాత్రం ఫిర్యాదు చేయలేక భయపడుతూ ఉండడం వల్ల ఆ ముగ్గురు మహిళలు మరిన్ని అక్రమాలకు మరిన్ని పచ్చని కుటుంబాలను విడగొట్టే విధంగా రెచ్చిపోతూ లక్షలకు లక్షలు పోగు చేసుకుంటున్నారని చర్చించుకుంటున్నారు. స్థానిక తొర్రూరు పోలీస్ స్టేషన్ లో కూడా వీరు చేస్తున్న ఆగడాలు తెలిసినా కూడా వారిని ఏమి చేయలేని స్థితిలో తొర్రూరు పోలీసులు ఉన్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. వీరిపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే వారి పేరు బయటకు రానీయకుండా ఆ ముగ్గురు మహిళ డాన్లను అరెస్టు చేసి కేసులు నమోదు చేసే ఆలోచనలో పోలీసులు ఉన్నట్లు తెలుస్తుంది.. కానీ ఆ ముగ్గురు మహిళా డాన్ల చేతిలో మోసపోయిన యువతి యువకులు.. మోసపోయిన భార్య భర్తలు మరియు తదితర గొడవల్లో డబ్బులు ఇచ్చి గొడవలు లేకుండా చేసుకున్న వారు ఎవరైనా సరే వారిపై ఫిర్యాదు చేస్తే బాగుంటుందనే ఆలోచనల్లో కూడా పోలీసులు గాలిస్తున్నట్లు సమాచారం.

**అమాయకపు యువతి యువకులే ఆ ముగ్గురి మహిళల టార్గెట్.**

తొర్రూరు డివిజన్ పరిధిలోని అమాయకపు యువతి యువకులు.. చిన్న చిన్న గొడవలతో సతమతమయ్యే భార్యాభర్తలు ఆ ముగ్గురి మహిళల టార్గెట్ గా ముందుకు సాగుతూ వారికి మాయ మాటలు చెప్పి ఒకరిపై ఒకరికి చెడు అభిప్రాయాలు కలిగేలా చెబుతూ వారిని పోలీస్ స్టేషన్ వరకు వెళ్లి ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకునేలా చేస్తూ ఆ కేసులను వీరు దగ్గరుండి సాల్వ్ చేస్తూ ఇంత ఖర్చవుతుంది అంత ఖర్చు అవుతుందని చెబుతూ పోలీసులకు ఇవ్వాలి వారికి వీరికి ఇవ్వాలి అంటూ చెబుతూ వారి దగ్గర నుండి వేలకు వేలు వసూలు చేస్తూ అక్రమ సంపాదనే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఆ ముగ్గురు మహిళల ఆగడాలను అరికట్టాలని పోలీసులు ప్రయత్నిస్తున్న కానీ వారిపై ఫిర్యాదు చేయడానికి ఎవరు ముందుకు రాకపోవడం పట్ల కారణాలు ఏమిటో అర్థం కాక పోలీసులు సతమతమవుతున్నట్లు తెలుస్తోంది.

**ఆ ముగ్గురు మహిళలతో మోసపోయిన వారు ఫిర్యాదు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. సీఐ.**

ఆ మహిళలు పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతున్నారని మా దృష్టికి కూడా వచ్చిందని వారిపై ఫిర్యాదు చేసేవారు ఎవరూ లేరని... ఒకవేళ ఆ మహిళల చేతిలో మోసపోయిన వారు వారికి డబ్బులు ఇచ్చి మోసపోయిన వారు ఎవరైనా ఉంటే వారిపై ఫిర్యాదు చేస్తే ఫిర్యాదు చేసిన వారి పేరు కూడా బయటికి రానీయకుండా ఆ ముగ్గురు మహిళలపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తొర్రూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. తొర్రూరు పట్టణ పరిధిలోని కొందరు ఆ ముగ్గురు మహిళల గురించి ప్రజాదర్బార్ దినపత్రిక విలేఖరికి ఫిర్యాదు చేయగా ఇట్టి విషయంపై తొర్రూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐని వివరణ కోరగా ఆ మహిళల చేతిలో మోసపోయిన వారు వారిపై ఎవరు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు. మోసపోయారు అని ఇతరులు వచ్చి చెబుతున్నారు కానీ మోసపోయిన వారు మాత్రం ఎవరు ఫిర్యాదు చేయడం లేదని సీఐ అన్నారు. ఆ ముగ్గురి మహిళల వల్ల ఎవరికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా చూసుకునే బాధ్యత మేము తీసుకుంటామని బాధితులు ఎవరైనా సరే వచ్చి ఫిర్యాదు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ సత్యనారాయణ తెలిపారు.

# నిత్యవసర సరుకులు అందజేత

**శుభ తెలంగాణ :** పశ్చిమ నియోజకవర్గం లోని 11వ డివిజన్ రంగంపేట లో నిన్న రాత్రి కురిసిన వర్షానికి రంగంపేట నివాసి ఆశా వర్కర్, ఎర్రోళ్ల రేవతి వారి యొక్క నివాసగృహం కూలిపోవడం జరిగింది. ఇట్టి విషయం స్థానిక నాయకులు కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్ ద్వారా ప్రభుత్వ చీఫ్ విప్, పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ దృష్టికి తీసుకుపోగా వెంటనే మండల రెవెన్యూ అధికారులతో మాట్లాడి నష్టపరిహారం మరియు వారికి నిత్యవసర సరుకులు అందించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. వెంటనే మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాంప్రసాద్ వచ్చి ఇల్లు పంచనామ నిర్వహించి రంగంపేట రేషన్ డీలర్ జస్వంత్ ని పిలిపించి నిత్యవసర సరుకులు ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాలకుమ్మరి పరుశరాములు, డివిజన్ ఉపాధ్యక్షులు గుల్ల రాంబాబు, యూత్ అధ్యక్షులు కట్కూరి నాగరాజు గౌడ్, సోషల్ మీడియా అధ్యక్షులు పొడిశెట్టి వాసు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com